# చిట్టి కథ

ఇరవై సంవత్సరాల తరువాత అనుకోకుండా సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో ఒకరికొకరు తారస పడ్డారు సరళ, శేఖర్. ఓ నిమిషం నిదానంగా గమనించాక మరోనిమిషం ఆలోచించాకగానీ గుర్తుకు రాలేదు వాళ్లకు ఎదుటి వ్యక్తి ఎవరా అన్న విషయల ముందుగా శేఖర్ పలకరించాడు.

"మీరు... మీ పేరు సరళ కదూ!"

"అవును... మీరు... మీరు శేఖర్ కదూ! సారీ... వెంటనే గుర్తు పట్ట లేకపోయాను."

"ఫరవా లేదు లెండి... గుర్తు పట్టేటట్లే ఉన్నానా నేను! అప్పుడెంత సన్నంగా ఉండేవాడ్ని! ఇప్పుడో... షేప్‌లెస్‌గా తయారయ్యాను! అవునా!" అన్నాడు బిగ్గరగా నవ్వేస్తూ.

"సరే లెండి... నేను మాత్రం మారలా! అప్పుడెలా ఉండేదాన్ని ఇప్పుడెలా ఉన్నాను.. ఇంతకీ ఏ ఊరు వెళ్తున్నారు?"

"మద్రాసు, అఫిషియల్ డ్యూటీ... మీరో..."

"నేను మద్రాసుకే... ఎగ్జామినర్ గా వెళ్తున్నా."

"ఊరు కొత్త కాదుగదా! జాగ్రత..."

"అబ్బే... మా అత్తగారి ఊరు అదేనండీ. భయమేం లేదు. మీరు ఎక్కడ స్టే చేస్తున్నారు?"


"మా బావమరిది గారింట్లో"

కొద్ది సేపు ఇద్దరూ మౌనంగా ఉండిపోయారు.

లక్షన్నర కట్నం డిమాండ్ చేశాడు. చివరికి ఎంత సంపాదించాడో! మనసులో కాస్త కోపంగా అనుకుంది సరళ అతనినే గమనిస్తూ.

'పైసా కట్నానికి కూడా ఒప్పుకోను అని మొండికేసింది. చివరికి ఎవరు చేసుకున్నారో!' అనుకున్నాడు శేఖర్ చూసీ చూడనట్లు ఆమెనే గమనిస్తూ. ఇద్దరికీ పెళ్ళిచూపులు గుర్తొచ్చాయ్.

"పిల్ల అందంగా ఉంది చదువుకున్నది. కానీ కనీసం లక్షన్నరన్నా కట్నం తీసుకోందే మన స్టేటస్ ఏం




ఉంటుంది... పోన్లే... కోఅంటే కోటి మంది అమ్మాయిలు..." అన్న తల్లితండ్రుల అభిప్రాయానికి వంత పాట పాడాడు శేఖర్.

"పిల్లవాడు స్మార్ట్‌గా ఉన్నాడు... మంచి ఉద్యోగం కట్నం డబ్బు దే ముందిలే ఎలాగోలా సర్దుకుందాం..." అన్న తల్లి తండ్రులు అభిమతాన్ని కచ్చితంగా ఖండించింది సరళ.

"ఏం కట్నం ఎందుకివ్వాలి? అందం ఉంది, చదువుంది నాకేంతక్కువ?" అంటూ వాదించింది. అలా కాన్సిల్ అయింది సంబంధం. టికెట్ కలెక్టర్ రావడంతో ఆలోచనల్నుండి తేరుకున్నారు ఇద్దరూ. కాసేపయాక ముందుగా సరళే అడిగింది. ఎందరు పిల్లలు"

"ఇద్దరూ ఆడపిల్లలు! మీకు?"

"నాకు ఇద్దరూ మగపిల్లలే!" నవ్వుతూ జవాబిచ్చింది సరళ.

ఇప్పుడు చూడాలి ఇద్దరు కూతుళ్ళకు ఎన్ని లక్షల కట్నం ఇచ్చి పెళ్ళిళ్ళు చేస్తాడో! అనుకుంది మనసులో...

"కొడుకులకు కట్నం తీసుకోకుండా పెళ్ళిళ్ళు చేస్తుంది కాబోలు!" నవ్వుకున్నాడు శేఖర్.

మద్రాసు రాంగానే ఎవరిదారిన వాళ్ళు వెళ్ళిపోయారు ఇద్దరూ. ముదిరిపోయి బట్టతల తెల్లజుట్టు రావడంతో తన డిమాండుతగ్గిపోయి చివరికి బాచిలర్‌గానే శేఖర్ ఉండిపోవాల్సి వచ్చిందన్న నిజం సరళకు తెలియదు!

ముందు పైసా కట్నం కూడా ఇవ్వడానికి ఒప్పుకోక పోవడం వల్ల, ఆ తరువాత వయసు ముదిరాక రెండు మూడు లక్షల కట్నం గుమ్మరించినా ఎవరూ చేసుకోడానికి ముందుకు రాక పోవడం వల్ల పెళ్ళికాకుండా ఉండిపోయింది సరళ అన్న నిజం శేఖర్‌కి తెలియదు!!

—యమ్. నాగమణి.

సారాంశంగానే మిగిలిపోయింది.

రేష్మా అంటే ఎందరో కుర్రాళ్లు పడి చచ్చిపోయేవాళ్లు. గిట్టని వాళ్లు అభిజిత్‌తో ఆమెకున్న ప్రేమవ్యవహారం గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు. ఫలితాంగా ఆమె మీద ఆంక్ష విధించబడింది. నిఘా ఎక్కువైంది. కట్టడిలో పెట్టారు ఆమెను.

అభిజిత్ కవిత్వం వ్రాసేవాడు. పెయింటింగ్ చేసేవాడు. రేష్మాకు కూడా పైఇంటింగ్ అంటే ఇష్టం. చక్కగా పాడేది. ప్రత్యేకంగా సంగీతం క్లాసులకు వెళ్లేది.

అభిజిత్, రేష్మా పెద్దలకు దొరక్కుండా కలుసుకుంటూనే వున్నారు. అవిషయం తెలిసి రేష్మా తండ్రి సుకేన్‌దాస్‌గుప్తాకు రక్తం ఉడికి పోయింది. రేష్మాను కాలేజీకి వెళ్ళకుండా చేశాడు. రేష్మా కొరకు సంబంధాలు చూడసాగాడు. రేష్మా కాలేజీ మానేసింది. కాని సాయంత్రం సంగీతం క్లాసుకు మాత్రం వెళ్లేది. అలా మళ్ళీ ఇద్దరూ కలుసుకొనే అవకాశం దొరికింది. ఒకరోజు రేష్మా అభిజిత్‌తో తనకు సంబంధాలు చూస్తున్నారనీ, వెంటనే అక్కడ్నుంచి పారిపోవడం తప్పించి గత్యంతరం లేదనీ అన్నది.

1982 జూన్ 24వ తేదీ సంగీతం క్లాసుకు వెళ్ళిన రేష్మా తిరిగి రాలేదు. తల్లిదండ్రులు ఆ రాత్రంతా జాగారం చేశారు. తెలిసిన వాళ్ళందర్నీ అడిగారు. ఆమె జాడ తెలియలేదు. తెల్లావారి అభిజిత్ కూడా కన్పించడం లేదని తెలిసి సుకేన్‌దాసు అభిజిత్ ఇంటికి వెళ్ళి అతడి తండ్రి ఆశుతోష్‌దేవనాథ్‌మీద అరుపులు ప్రారంభించాడు. ఆయన సుకేన్‌ను శాంతపర్చడానికి యత్నించాడు. "వాళ్ళిద్దరూ గాఢంగా ప్రేమించుకున్నారు. మనం అడ్డుపడినా లాభంలేదు." అన్నాడు.

"చూస్తాను." అంటూ సుకేన్‌దాస్‌గుప్తా పోలీసు ఆఫీసర్నును కలుసుకున్నాడు. రిపోర్టు ఇచ్చాడు.

అభిజిత్ దగ్గర బంధువు డార్జిలింగ్‌లో వున్నాడు, వాళ్ళిద్దరూ తిన్నగా అతడి దగ్గరకెళ్ళి చెప్పుకొని ఎలాగయినా తమకు మార్గం చూపించమని దీనంగా వేడుకొన్నారు. అతడికివారి మీద జాలి కలిగింది. రిజిష్టర్ వివాహం చేస్తానని చెప్పి తన స్నేహితుడి ఇంట్లో ఇద్దర్నీ దాచాడు. రిజిష్టర్ మారేజ్‌కి ప్రయత్నాలు చేస్తున్నాడు.

మూడో రోజు అభిజిత్ బంధువు, తన స్నేహితుల ఇంట్లోవున్న వాళ్ళదగ్గర కెళ్ళి, రేష్మా తండ్రి పోలీసురిపోర్టు ఇచ్చాడనీ, పోలీసులు వాళ్ళను వెతుక్కుంటూ డార్జిలింగ్ వచ్చారనీ, తనను ప్రశ్నించారనీ చెప్పాడు. భయపడవద్దని చెప్పి, జాగ్రత్తగా వుండామని హెచ్చరించి వెళ్ళిపోయాడు.

అభిజిత్‌కూ, రేష్మాకూ భయం పట్టుకుంది. ఎలాగయినా పోలీసులు తమకు పట్టుకుంటారనీ, రేష్మాను తండ్రికి అప్పగిస్తారనీ నమ్మకం కలిగింది. ఇద్దరూ ఆ సాయంత్రం ఇప్పుడే వస్తామని చెప్పి బైటికి వెళ్ళిపోయారు. రేష్మా చక్కగా అలంకరించుకొన్నది. ఇద్దరూ హొటల్‌కు వచ్చి గది తీసుకున్నారు. బేరర్‌చేత రెండు పెద్ద పెద్ద పూలమాలలు తెప్పించుకొన్నారు.

ఇద్దరూ మాలలు మార్చుకున్నారు. ఆమె నొసటన, పాపట్లోనూ సిందూరం దిద్దాడు అభిజిత్. ఇద్దరూ పొద్దుపోయేంత వరకూ కబుర్లు చెప్పుకున్నారు. ఏడ్చారు, ఒకరి కన్నీరు ఒకరు తుడిచారు. చివరకు పండ్లు కోసే చాకుతో గొంతులుకోసుకున్నారు. ఒకర్నొకరు కౌగలించుకొని పడుకొన్నారు. చావుబతుకుల్లోవున్నవారిని పోలీసులు ఆసుపత్రిలో చేర్చారు.

తల్లిదండ్రులు వచ్చేసరికి ఇద్దరూ ఈ ప్రపంచానికి దూరంగా, ఎవరికీ అందనంత దూరంగా వెళ్ళిపోయారు.

బ్రతికి వుండగా హర్షించని లోకం వారు చనిపోయాక వారి అమర ప్రేమను గురించి వేనోళ్ళపొగిడింది.

ఇలా చాలా కథలు వింటూంటాం.

ఇదే నెల రెండు రోజుల క్రితం—అంటే 22వ తేదీన ప్రకాశం జిల్లాకు సంబంధించిన ఇద్దరు ప్రేమికులు రైలు కిందపడి చనిపోయినట్టు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చింది.

ప్రేమించడం తప్పుకాదు. ప్రేమించిన వాళ్ళు పిరికివాళ్ళుగా ఇలా ప్రాణాలు తీసుకోవడం తెలివి తక్కువతనం. సాహసంతో అడ్డంకుల్ని ఎదుర్కోవాలి. ఇలాంటి వారికి ఆదరణ చూపే వాళ్ళు సమాజంలో లేకపోలేదు. చచ్చి సాధించేది ఏమీ వుండదు.

ప్రేమికులారా, సమాజానికీ, కుటుంబంలోనివారికీ భయపడి చావకండి, ధైర్యంగా అడ్డంకులను ఎదుర్కొని జీవితంలో ముందుకు పయనించినవాళ్ళే ధన్యులు. ఆదర్శజీవులు. యువతీయువకులారా ఆలోచించండి.